కథ

''మనసుతో మనసు చెలిమి చేస్తేనే మనువుకు అర్థం ఏర్పడుతుంది. ఆ మనసు పలికే మూగ వూసులు పారిజాతాలై ఊహల్ని సేదతీరుస్తూంటే మనిషి తనువు తరిస్తుంది.''

# ఆ ఇద్దరి మధ్య

అసలు ఉత్పల మనసు ఎలా అర్థం చేసుకోవాలో తెలియడం లేదు శరత్‌చంద్రకి. ఒకసారి ఆమె ఏమీ తెలియని అమాయకురాలనిపిస్తుంది. ఒకసారి ఆమెలో ఏదో లోతు దాగివుందన్న అనుమానం కలిగి చెప్పలేని కోపం వస్తుంది. అలా మాట్లాడవద్దని ఆమెను వారించాలనుకుంటాడు. కానీ తన ఫీలింగ్స్‌నీ, అసంతృప్తిని ఏమాత్రం గుర్తించకుండా తన ధోరణిలో తను చెప్పుకుపోతూంటే ఉత్పలను ఎలా ఆపాలో అర్థంకాక ఆమె మాటల్ని నిర్లిప్తంగా వింటుంటాడు. కానీ ఆమె మాటలు వింటుంటే శరత్‌చంద్రకి నిరుత్సాహం కలుగుతోంది. ఎప్పుడూ అదే గోల, వారిద్దరి మధ్య ఏదో సంబంధం తప్పక వుండే వుంటుంది. లేకపోతే పదే పదే ఎందుకు అతణ్ణే గురించి మాట్లాడుతుంటుంది. నిజానికి ఉత్పల మాటకు ముందు, 'మా ఉమ. మా ఉమ' అంటూ మొదలుపెడితే కొత్తలో 'ఉమ' అంటే ఎవరో తన స్నేహితురాలు అనుకొని ఆ కబుర్లు, కథలు అన్నీ ఉత్సాహంగానే వినేవాడు. పోను పోను ఆ ఉమ స్త్రీ కాదని, ఉమాపతి అనే పురుషుడని తెలిసి కాస్త గాబరాపడ్డాడు. అయినా ముందు ఏదోలే పరిచయస్తుడో, పొరుగింటివాడో, లేకపోతే ఏ దూరపుబంధువో కావచ్చుని సర్దుకున్నాడు. రాను రాను ఉమ కథలు మరీ ఎక్కువై అతణ్ణి విసిగించసాగాయి. అంతేకాక ఏదో తెలియని ఆందోళన, భార్య 'మనసు'ను గురించి ఏదో చెప్పలేని భయం అతనిలో చోటుచేసుకోసాగాయి.

ఇక్కడ శరత్‌చంద్ర, భార్య ఉత్పల గురించి రెండుమాటలు చెప్పాలి. దశరథరామయ్య, శకుంతలమ్మగార్ల గారాల బిడ్డ ఉత్పల. దశరథరామయ్య ఆ ఊరి కామందు. తమ ఇంట అడుగుపెట్టిన మహలక్ష్మి అని, తన కన్నకొడుకు కన్నా చాలా మిన్నగా చూసేవారు ఆమెను. అమ్మా నాన్నల అనురాగంలో ఆమె జీవితం రాగమయంగా సాగిపోయేది. తండ్రి గారాబం, తల్లి మమకారం చెరగని ఆమె పదహారేళ్ల పరువం లోనికి ప్రవేశించినా పసితనాల పాపాయిగానే మిగిలిపోయింది.

ఉత్పల అమాయకురాలేమీ కాదుగాని స్వతహాగా అతి మంచిగుణం గల అమ్మాయి. తన మనసులో ఏమీ దాచుకోలేనితత్వం కావడంతో మనుషుల మధ్య సాధారణంగా కనిపించే అల్పబుద్ధి, సంకుచితత్వాలు ఆమెలో మచ్చుకైనా కానరావు. నచ్చిన విషయాన్ని నిస్సంకోచంగా చెప్పగలగడం ఆమె నైజం. అదీగాక అమ్మాయిలకి సహజంగా అలవడే వినయం, విధేయత, సిగ్గు కొరవడి చదువులో కూడా ఒకింత వెనుకంజలో వుండేది. మందకొడిగా వుండే ఆమె చదువు, ఆటపాటలు, ఇంటిపనుల మీద కూడా శ్రద్ధ చూపించేది కాదు. అందంగా వున్నా చురుకుపాలు తక్కువ కావడంతో పుస్తకాల మీద మనసు ఎక్కువ లగ్నం చేసేది కాదు. ఉత్పల అన్న బాలాజీ, అతని క్లాస్‌మేట్ ఉమాపతి. చదువులో అతనిది ఎప్పుడూ పైచేయి అయినా మిగతావారికి ఎప్పుడూ దూరంగా వుండేవాడు. ఉమాపతికి స్నేహితులు ఎవరైనా వున్నారంటే అది బాలాజీ, అతని చెల్లెలు ఉత్పల మాత్రమే. ఉమాపతి స్వతహాగా చురుకైనవాడు. తన తెలివితేటలతో దశరథరామయ్యగారిని అన్ని విషయాలలోను ఆకట్టుకొనేవాడు. అనాథ అయిన ఉమాపతికి దశరథరామయ్య తన చేతనైన చేయూతనందించేవారు.

ఉమాపతికి ఉత్పల అంటే అభిమానం. తన ఉన్నతికి ఆధారమైన కామందు గారమ్మాయి, అమ్మానాన్నల అతి గారాబం మాటున వాస్తవాన్ని ఆకళింపు చేసుకోలేకపోతోంది. ఆ ఈడు పిల్లలు చదువుసంధ్యలలోను, ఆటపాటలలోను ఎంతో ముందుంటుంటే, ఆమె ఆ విషయాల్లో ఎంతో వెనుకంజ వేస్తోంది. ఎదిగే వయస్సులో ఎదగని మనస్సుతో చిత్రంగా వుండే ఆమెను చూసి ఉమాపతి చాలా బాధపడేవాడు. ఆమె ఈ కాలపు ఆడపిల్లల్లా వుండాలని ఆశపడేవాడు. చిన్నతనం నుండి ఆమెకు గైడ్ చేసే ఉమాపతి తెల్లవారుఝామున చదువుకు నిద్ర లేపి ఆమెను కూర్చోపెట్టడం, అర్ధరాత్రి చాలాసేపటివరకు చదివించి ఆమెకు తెలియని విషయాలు చెప్పడం చేసేవాడు. ఉత్పలను స్కూలుకు తీసికెళ్లడం నుండి పరీక్ష ఫీజు కట్టడం, చివరికి పరీక్షలకు తీసికెళ్లి ఎగ్జామ్స్ హాల్లో నెంబరు చూసి కూర్చోపెట్టి బయటకు వచ్చేవరకు కూడా అతనిదే బాధ్యతైపోయింది. ఎప్పుడూ తమ పనుల్లో తలమునకలై వుండే దశరథరామయ్యకి ఉమాపతి తమ ఇంట్లో ఒకడిగా కలిసిపోవడం ఆనందం కలిగించేది. శకుంతలమ్మగారి అభిమానం కూడా సంపాదించడంతో ఆ ఇంట్లో ఒక పెద్ద దిక్కు అయిపోయాడు.

తన తెలివితేటలతో, స్వచ్ఛమైన వ్యక్తిత్వంతో తన అన్న చదువుసంధ్యల్ని, తన బాగోగుల్ని చూసే ఉమాపతి, ఆమెలో మామూలు మనిషి స్థాయినుండి ఉన్నతమైన స్థానాన్ని సంపాదించాడు. లాలించి, బుజ్జగించి, బాధ్యతల్ని గుర్తుచేసి మనిషిగా తీర్చిదిద్దిన అతన్ని తను జన్మలో మరచిపోదు, అదా...నెవ్వర్.

యుక్తవయస్సులో అమ్మానాన్నలు తనకు పెళ్లి సంబంధాల్ని చూస్తుంటే తన ఆత్మబంధువును ఒదిలి వెళ్లలేని ఆమె మనసు విలవిలలాడింది. చివరికి తమ జీవన పయనంలో తన స్టేషన్ వచ్చేసరికి శరత్‌చంద్ర చేయి పట్టుకుని రైలు దిగక తప్పలేదు ఉత్పలకి. ఎవరో తెలియని పరాయి మనిషి చేయి అందుకున్న ఆమె హృదయంలో మొదట కలకలం రేగినా తరువాత శరత్‌చంద్ర మంచిమనిషి, సహృదయుడని తెలిసి సరిపెట్టుకుంది.

★ ★ ★

కొత్తగా వివాహమై కాపురానికొచ్చిన భార్య ధోరణి శరత్‌చంద్రకు వింత కలిగిస్తోంది. ఒక నాలుగురోజులు ఇద్దరూ ప్రపంచం తెలియని ప్రణయంలో విహరించాక వాస్తవ లోకంలో పడ్డారు. ఏరి కోరి చేసుకున్న ఉత్పల తన సౌందర్యంతోను, విలాసంతోను శరత్‌చంద్ర హృదయాన్ని పూర్తిగా ఆకర్షించి ఆకట్టుకుంది. ఆమె పట్ల అమితమైన ప్రేమానురాగాలు చోటుచేసుకున్నాయి.


ఒకసారి ఇద్దరూ ఏదో సరదా సరాగాల్లో వుండగా అంది. ''మా ఉమకైతే నేనిప్పుడే పెళ్లి చేసుకొని సెటిలైపోవడం ఇష్టం లేదు. నీలాంటి ఇంటిలిజెంట్ గర్ల్ అప్పుడే పెళ్లిచేసుకొని వంటింటికి అంకితమైపోవడం ఏమిటి. నీవు బాగా చదివి పోస్టు గ్రాడ్యుయేషన్ చెయ్యాలి అనేవాడు.''

శరత్‌చంద్ర మనసు కాస్త చిన్నబుచ్చుకొంది. ''పెళ్లి అయినంత మాత్రాన అందరూ వంటింటికే పరిమితమైపోతారా! నిజంగా చదువుకోవాలనే ఆసక్తి వుంటే ఎందుకు చదువుకోకూడదు. మేరేజ్ అయ్యాక చదువుకొని డిగ్రీలు సంపాదించి ఉద్యోగంలో చేరినవాళ్లు ఎంతమంది లేరు. నీకు పైకి చదవాలని వుంటే చెప్పు. కరెస్పాండెన్స్ కోర్సులో చేరుదువుగాని'' చదువు ఆపెయ్యమంటే తనెక్కడ నిరంకుశ భర్త అని నిందిస్తుందోనన్న భయంతో ఒక ఆఫర్ ఇచ్చాడు.

''నేను అసలే లేజీ ఫెలోని, మా ఉమ అలా అనేవాడని చెప్పాను కానీ ఇంకేం చదువూ'' అని దీర్ఘం తీసి ''అతను ఊళ్లో లేకపోబట్టి సరిపోయింది, లేక

పోతే...'' అని ఆగింది.

''లేకపోతే... మన పెళ్లి అయ్యేదే కాదంటావా?'' అన్నాడు శరత్‌చంద్ర వింతగా, ఎవడో ఈ ఉమ? ఈమెను ఇంతగా ప్రభావితం చేస్తున్నాడనుకొని.



'' అది కాదు కానీ...' అని ఆగి ''ఉమ అంటే మా మమ్మీకి, డాడీకి కూడా చాలా ఇష్టం. అతనేం చెప్పినా వాటినే అంగీకరిస్తారు. ఎందుకంటే అతనెంతో తెలివైనవాడు. అన్నీ ముందు వెనుకా ఆలోచించి చెప్తాడు. మా డాడీకి కుడి భుజంలా వుండేవాడు. ఉద్యోగం చేసినా చెయ్యకపోయినా ఆడపిల్లలకి చదువు అవసరం అంటాడు'' అంది కళ్లు అర మోడ్చి తన్మయంగా.

మనిషికి కొన్ని బలహీనతలుంటాయి, కానీ నైతిక విలువల కోట ఆ బలహీనతల్ని ఒక హద్దు దాటి బయటకు వెళ్లకుండా కాపాడుతూ వుంటుంది. ఎప్పుడైతే అవివేకం మనిషిని గెలుస్తుందో ఆ కోట బద్దలై పోతుంది.

శరత్‌చంద్ర మది మైదానం చీకటితో అలుముకుపోతోంది. అప్పుడే ఆకాశంలో ఉదయించడానికి తంటాలు పడుతూన్న చంద్రుడు, అభాగ్యుడు అందుకోలేని స్వర్గంలా వున్నాడు. కన్న కలలు కాలి బూడిద అయినప్పుడు, ఊహలు ఎండమావులై వెక్కిరించినప్పుడు సహనాన్ని కోల్పోతాడు మానవుడు.

పరాయి మనిషిని తన భార్య ఇంతగా ప్రశంసించడం శరత్‌చంద్రకు బాధనిపించింది. కానీ అతడి గురించి మరిన్ని వివరాలడిగి, వారిద్దరి స్నేహాన్ని మరెంత అర్థం చేసుకునే ప్రయత్నం చెయ్యలేకపోయాడు. చదువు సంస్కారం గల మనిషి, భార్యను పొరపాటుగానైనా ఇంకో మనిషితో ఇంకోవిధంగా భావించలేడు.

అయినా మనసులో జెలసీ, ఉక్రోషం, ఎందుకో దిగులు. ఉత్పల ఆ ఉమ గురించి తనదగ్గర మాట్లాడకుండా వుంటే బావుండుననుకొనే వాడు.

**వడలి రాధాకృష్ణ**

కాని ఆమె మానదు. ప్రతిరోజూ ఎందుకో ఒకందుకు ఏదో సందర్భంలో అతన్ని గుర్తుచేసుకుంటూనే వుంటుంది. గుర్తుచేసుకోవడంతో ఆగక శరత్‌చంద్రని కూర్చోపెట్టి ఏదో సంఘటన తాలూకు చిన్న పిట్టకథ చెప్తుంది. అంతే శరత్‌చంద్ర మూడ్ ఆఫ్ అయిపోతుంది. ఆమెను ఏమీ అనలేక ఆ స్మృతులను భరించలేక మనసులో విలవిలలాడుతుంటాడు.

ఒకసారి 'ఫ్రెండ్' అంటుంది, ఒకసారి 'బాస్' అంటుంది. మరోసారి 'గురుడు' అంటుంది. ఒకసారి 'ఉమ' అంటుంది. ఆమె నిత్యం ఆ ఉమ అనే అదృష్టవంతుడ్ని తలచుకున్నంతగా, తల్లిదండ్రుల్ని, తోడబుట్టినవారిని కూడా తలచుకోదు.

అతని స్పందన ఎలా వుంది? తను మాట్లాడుతుంటే శరత్‌చంద్ర ఫీలింగ్స్ ఎలా వుంటాయి అన్న సంకోచం కూడా కనబడదు.

తన మనసులోని జ్ఞాపకాలను మననం చేసుకుంటున్నట్లుంటుంది. తను చెప్పేది అతను రిసీవ్ చేసుకున్నాడా లేదా అని కూడా పట్టించుకోదు.

చెప్తూ చెప్తూ ఒక్కోసారి మూడీ అయిపోతుంది. ముఖం ఏమిటో దిగులుగా పేలవంగా రంగు మారిపోతుంది. మబ్బు కమ్మిన కళ్లలో నీలినీడ బరువుగా కదులుతుంది. తక్కున సంభాషణ ఆపి ఏదో పని మిష మీద శరత్‌చంద్ర చూపుల్నుంచి తప్పించుకొని లోపలికి వెళ్లిపోతుంది.

ఒకసారి ఉండపట్టలేక అడిగాడు. ''మరి నీ ఉమాపతినే పెళ్లి చేసుకోలేకపోయావా! నన్నెం

దుకు చేసుకున్నావ్?'' అని.

''ఇంతకీ నన్ను అర్థం ేసుకున్నది ఇదేనన్న మాట. అభిమానం వేరు, పెళ్లి వేరు. స్నేహం వేరు, జీవితం వేరు. మనం ే స్నేహాలన్నీ పెళ్లిళ్ల వరకూ వెడతాయనుకోవడ పొరపాటు. ఉమాప తిని మీరు తక్కువగా అర్థ చేసుకుంటున్నారు. అతను నాకు, మా కుటుం ానికి కావాల్సిన వ్యక్తి. అతను దగ్గర లేకుండా నేను మ్మల్ని పెళ్లి చేసుకో వడం నాకిష్టం లేదు. కానీ ే సమయానికి అత నికి బ్యాంక్ ఉద్యోగం వచ్చి కలకత్తాలో జాయిన్ కావాల్సిరావడంతో పెళ్లి సమ యానికి వుండకుండా పోయాడు. ఒక్కమాటల్ చెప్పాలంటే నేను మిమ్మల్ని పెళ్లి చేసుకుం న్నానన్న ఆనందం కన్నా, అతను ఆ సమయా కి లేకపోవడం నాకు ఎంతో బాధ కలిగించింది.

శరత్‌చంద్ర నోట మా రాలేదు. ఏమిటీ మనిషి, తన ముందు మరో రాయి మనిషిని పొగి డితే తను భరించగలడా? అ పెళ్లి అయిన తొలి రోజుల్లో, ఒకరి పట్ల ఒకరి పూర్తిగా అవగాహన లేని రోజుల్లో, పడుచు జం ఊహల్లోనికి మరో వ్యక్తి ప్రవేశిస్తే వారిద్దరి మధ్య నురాగం ఎలా చిగు రిస్తుంది. అయినా ఏమిటీ మ షి! తన భర్త మనసె రిగి మసులుకోలేని ఈమె వి త ప్రవర్తన ఏమిటి?

ఒకసారి దశరథరామయ్య శకుంతలమ్మ వచ్చి నప్పుడు కూడా వారిమధ్య ఇ ప్రస్తావన. ''ఉమా పతి మొన్న రాసిన లెటర్‌లో న్ను అడిగాడు, నీ పెళ్లికి రాలేకపోయినందుకు లా బాధపడ్డాడు.''

''అల్లుడూ! ఉమాపతికి త్పల అంటే చాలా మమకారం. ఆమెను చూసి ంతగానో పొంగిపో యేవాడు. ఆమె సంతోషా తన సంతోషంగా భావించేవాడు.''

''శరత్ చంద్రలో ఆవేశ పెల్లుబికింది. తన భార్య ఆరాధించే ఆ యువక ఏ ఎంత అదృష్టవం తుడు. సాధారణంగా ప్రతి గాని, పురుషుడు గానీ పెళ్లికి ముందు వ్యవ రాల్ని ఎట్టి పరిస్థితి లోను కి చెప్పకుండా రాజీపడి మన లోనే అజ్ఞాపకాల్ని సమా చేస్తూ ఉంటారు. అలా చేయ పక్షంలో వింత వింత సమస్య కొనితెచ్చుకున్నవారవుతార కానీ ఉత్పల! అతన్ని ఎప్పుడ హైలైట్ చేసి మాట్లాడుతుం అతను లేనిదే తన జీవి లేనట్లు, అతను తన ప్రాణ న్నట్లు ఆమె మాట వింటుంటే అతను చాలా మం వాడు, అందగాడు, ఉన్నతు అనిపిస్తోంది శరత్‌చంద్రకు.

తన భార్య మెచ్చుక న్ని ఒకసారి చూడాలనిపించింది తనకు.

★ ★ ★

''ఇతనేనండి! మా ఉమాపతి- ఉమా! మా పె కి రాలేదు కదూ. మీట్ మై హజ్బెండ్ శరత్ చ ద్ర. ఉమాపతిని చూసిన శరత్‌చంద్ర అవాక్కై పోయాడు.

'ఇతని గురించేనా తన భార్య ఎంతో గొప్పగా చె ది''

అతని నడక, రూపం, మాటతీరు చూస్తే ' నుషుల్లో మరీ ఇంత అందవికారులు, కురూ ప ు ఉంటారా' అనిపించి శరత్‌చంద్ర మనసు బ ధపడింది.

చీకటిలో నిలబడితే మనిషి కనిపించనంతటి న ుపుఛాయ, కుంటినడక, అంగవైకల్యపు చే లు, చెదిరినజుట్టు, మాసిన గెడ్డం, చికాకుగొ ి కనుముక్కు తీరులతో చాలా వికృతంగా కనిపి స్తు న్నాడు. శరత్‌చంద్రకు ఎందుకో 'పదహారేళ్ల వ సు' సినిమాలో చంద్రమోహన్ గుర్తుకు వ చ్చాడు.

''నమస్కారమండీ! దశరథరామయ్యగారు న ు దారి చూపించినదేవుడు. వాళ్లబ్బాయి బ ాజీ నాకు క్లాస్‌మేట్. ఇక ఉత్పల మా బంగారు త ్లి. మా అందరి గారాలపట్టి. నాకు ఈ మధ్యన ' కల్లీ హాండీ క్యాప్డ్' రిజర్వేషన్ కోటాలో బ్యాంక్ ఉ ్యోగం వచ్చింది. పోస్టింగ్ కలకత్తా. దూరం కావ డ ంతో సెలవులీలుకాక మీ పెళ్లికి రాలేకపోయాను.

''ఈమెకు బాధ, బరువు అనేవి తెలియ కు డా చాలా అపురూ పం గా పెంచుకుని మీచే తు ల్లో పెట్టాం. మీ ు చాలా మంచి వా ు. మా అమ్మా య ికి ఒక భర్తగా సు ఖ జీవితాన్ని ఇస్తా రని మా కోరిక'' తన చేతులు పట్టుకుని పడుతున్న ఉమాపతి మనసులోని ఆర్ద్ర చలించిపోయాడు శరత్‌చంద్ర. అతని రాన్ని చూసి సిగ్గుతో కుచించుకుపోయా స్వార్థం, సంకుచితత్వాలకతీతమైన ఉమా వ్యక్తిత్వం ముందు, దృఢమైన అతని సంస్కా ముందు తాను చాలా చిన్నవాడుగా అనిపించిం అతని అంగవైకల్యం చాలా చిన్న విషయం తోచింది.

తను ఉత్పలని ఎంత అపార్థం చేసుకున్నా అవివేకంతో లేనిపోనివి విపరీతంగా ఊహించుకు భార్యపై అపోహలు ఏర్పరచుకున్నాడు. ఉమా ఎంత మంచివాడు. అందుకే అతని బాహ్య పాన్ని పట్టించుకోకుండా అంతః సౌందర్య ఉత్పల మెచ్చుకునేది. అసలు తమ బలహీనత నొక్కిపట్టి పైకి కృత్రిమంగా నవ్వుతూ కన్పించే జనావళి మధ్య తన భార్య ఎంత ఉన్నతురాలు మనసులో ఏమీ దాచుకోకుండా, కల్మషం అనే లేకుండా అంతా పైకి చెప్పేసే బోళామనిషి ఆ అటువంటి ఆమెను తను అపార్థం చేసుకుని వా ద్దరి మధ్య ఏదో ఉందని విపరీతంగా ఊహించు న్నాడు.


''మా ఉమాపతితో మాట్లాడుతూ ఉండండి, వంట క్షణంలో రెడీ చేస్తాను''

''అది సరే! అతను అటువంటి లోపం కల డని నాకు ముందుగా ఎందుకు చెప్పలేదు''

''నాకు నచ్చిన వ్యక్తుల లోపాల్ని, నోటితో చె డానికి నా మనసు అంగీకరించదు. ఉ హరణకు మీ విషయాన్నే తీసు కోండి, మీరు నా భర్త. మిమ్మల్ని ప్రేమిస్తాను, గౌరవిస్తాను, ఆరాధి స్తాను. మీరంటే చాలా ఇష్టం. కా గతంలో మాకు సహాయపడి ఉమాపతిని గురించి చెప్తుం మీరు చాలా అసహనానికి గుర వడం నేను గమనిస్తూనే ఉన్నా దాన్ని. కానీ మీరే విషయం గ్ర స్తారని మిమ్మల్ని, మీ బలహీ తను నేను ఎప్పుడూ నా నోటి మీకు చెప్పలేదు.''

భార్య మనసు అర్థం చేసు కున్న శరత్‌చంద్ర అపురూపంగా ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. అలా తీసుకోవడంలో ప్రేమ, అభిమానం, అనురాగం, వాత్సల్యం స్పష్టంగా కనిపిస్తు న్నాయి.

## సంజయ్ స్పెషల్ సాంగ్



హీరోయిన్స్ అందరూ పెద్ద బేనర్ వున్న సినిమాల్లో గెస్ట్ పాత్రో, లేదా ఏదైనా ఓ పాటలోనో నటించిన వాళ్లే. ఉదాహరణకి 'చైనాగేట్'లో ఊర్మిళ, 'ఘాతక్'లో మమతా కులకర్ణి, 'బడేమియా ఛోటేమియా'లో మాధురీ దీక్షిత్ 'ఫిజా'లో సుస్మితాసేన్, 'దిల్‌వాలోంకా దిల్'లో శిల్పా, 'దిల్‌సే'లో మలైకా అరోరా... ఇలా చాలామంది హీరోయిన్స్ పాటల్లో నటించి, మెప్పించారు. మరి మగాళ్లేనా తక్కువ తిన్నది అని, సంజయ్ దత్ కూడా డేవిడ్ ధావన్ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ చేసి అభిమానుల్ని మెప్పిస్తానని ఛాలెంజ్ చేశాడట. చూడాలి! ఎంతగా మెప్పిస్తాడో!

-విశ్రుత